APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

గురువారం 11-09- 2025

సంపుటి : 16 | సంచిక : 279 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 5 | వెల : రూ. 4 epaper.expresstelugudaily.com

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

### జమిక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని మిగతా 2లో..



2లో

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలుముమ్మరం

### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు

# చెక్ పెట్టాలి

### అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్
- చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



**న్యూఢిల్లీ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో..

### అవినీతి సొమ్మును

## కక్కిస్తాం

రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు

మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



2లో

### బిజెపిని నాశనం చేసే

## కుట్రలు

రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు

పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



2లో



2లో

### ప్రజాస్వామ్యం పట్ల

## ఆ ఇద్దరికీ గౌరవం లేదు

మోదీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు

## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
- సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
- రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ
- అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు

**అనంతపురం, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని మిగతా 2లో..



### మేడారం మహాజాతరకు

## భారీగా ఏర్పాట్లు

### భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క



**ములుగు, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, మిగతా 2లో..

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా



- ఆడని సినిమాకు విజయోత్సవాలా?
- రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు
- అబద్దాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట
- అనంతపురం సభపై జగన్ విమర్శలు

**అమరావతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పుచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్ధమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన అడ్వైర్-టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. మిగతా 2లో..

విలేకరులు కావలెను

స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక expresstelugudaily.com

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

Contacts

తెలంగాణ

95500 21491

# సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

(మొదటిపేజీ తరువాయి)

కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు– అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు



రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు– పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.

# వరద ప్రాంతాల్లో సహాయక చర్యలుముమ్మరం



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు–, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు– పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి, విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు–కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు–న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇల్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు–గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు– ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు– వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

# ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు



**గాంధీనగర్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభాయిపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ– లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు– వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు– సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ–' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు–, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం–2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ–చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు– కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ– ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

# అవినీతి సొమ్మును కక్కిస్తాం

**నల్గొండ, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ– కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మును రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ– రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు– ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

# బిజెపిని నాశనం చేసే కుట్రలు

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ– చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.

# మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు– తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.



# ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

- గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
- అనంత సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అనంతపురం, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్–సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమి స్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇందప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్– సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం...!

- భావి తరాల కోసం కలిసి నడుద్దాం
- రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి
- స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి
- ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి
- మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం
- డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి
- నీలం మధు ముదిరాజ్
- ఉమ్మడి కరీంనగర్ లో టిఎంపిఎస్
- బహిరంగ సభ
- వేలాదిగా హాజరైన జనం,
- భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం






**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టిఎంపిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ..ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు టిఎంపిఎస్ పని చేస్తుందని అన్నారు.ఉద్యమాలకు పురిటిల్లైన కరీంనగర్ లో టిఎంపిఎస్ వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బిసిడి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను ఛేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులుగా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధనతో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు.అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్,టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్,వైస్ చైర్మన్ కుమారస్వామి,సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి,ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్,బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యల నివారణ,అవగాహన కార్యక్రమం



**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని (సెప్టెంబరు 10) పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మానసిక శాస్త్ర (సైకాలజీ) విభాగం ఆత్మహత్యల నివారణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఇందులో భాగంగా సంగీత ప్రదర్శనలు, మానసిక ఆరోగ్యం పట్ల సంఘీభావం, సామూహిక బాధ్యతను ప్రతిబింబించే ఆత్మహత్యల నివారణ కార్యక్రమాలు జరిగాయి.ఆత్మహత్యపై దృక్పథాన్ని మార్చడం అనే అంశంపై గోడ పత్రికల రూపకల్పన, నినాదాల తయారీ పోటీలను నిర్వహించారు.ఆత్మహత్యల నివారణపై డాక్టర్ కున్మున్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు.ఈనెల 15వ తేదీ వరకు ఆత్మహత్యల నివారణ వారోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

## కంగ్టిలో ఈత మొక్కలు నాటిన ఎంపిడిఓ,ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం గ్రామానికి చెందిన రైతు గణేష్ గౌడ్ పొలంలో 150 ఈత మొక్కలను నాటడం జరిగింది.ఈ ఈత చెట్లు గీత కార్మికులకు మంచి ఆదాయాన్ని ఇస్తాయి వీటిని జాగ్రత్తగా సమీక్షించాలని తద్వారా వారికి లబ్ధి చేకూరుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య ఎక్సయిజ్ సబ్ ఇన్స్పెక్టర్ జి.పవన్ కుమార్,మరియు సిబ్బంది అలాగే ఎంపీఓ సుభాష్, మరియు ఏపీవో నరసింహ,రైతు గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ ఎస్ఐ శంకర్



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సివిల్ కోర్టులో సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ తెలిపారు.పోలీస్ కేసులకు సంబంధించి, యాక్సిడెంట్, గొడవలు, భూ తగాదాలు, వివాహ సంబంధించిన, కేసులపై రాజీ పడదగిన కేసులలో రాజీపడి కేసులను క్లోజ్ చేసుకోవాలన్నారు.రాజీమార్గమే రాజా మార్గమని ఆయన తెలిపారు.

## వైద్యంలో రసాయన, జీవశాస్త్రాల పాత్రపై చర్చాగోష్ఠి

- ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ ప్రొఫెసర్ రెనే గ్రీ
- సెమినార్ ను ప్రారంభించిన ఐఐసీటీ పూర్వ డైరెక్టర్



**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వైద్యానికి సంబంధించిన పదార్థాలు రసాయన, జీవ శాస్త్రాల పాత్ర' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో బుధవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలను ఒకచోట చేర్చి, వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో,సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో రసాయన, జీవ శాస్త్రాల యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడానికి వీలు కల్పించారు.ఫ్రాన్స్ లోని రెన్నెస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, సీఎన్ఆర్ఎస్ రీసెర్చ్ డైరెక్టర్ ఎమిరిటస్ ప్రొఫెసర్ రెనే గ్రీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 'పరిశోధనలో ఆవిష్కరణ యొక్క కీలక పాత్ర' అనే అంశంపై ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలో కాకతాళీయంగా కలిసొచ్చిన అదృష్టం (సెరెండిపిటీ)ఉత్సుకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, శాస్త్రీయ పరిశోధనకు ఫ్రాన్స్ లోని పరిశోధనావకాశాలను వివరించారు. బయోమెడికల్ పరిశోధన, మానవ ఆరోగ్య సంరక్షణలో దాని సామర్థ్యాన్ని నొక్కిచెప్పే సీఎల్ కే (%జూఖ%) కినేస్ ల నూతన,అత్యంత ఎంపిక చేసిన నిరోధకం అయిన డీబీ18 ఆవిష్కరణపై ప్రొఫెసర్ గ్రీ లోతైన అవగాహన కల్పించారు.ఐఐసీటీ మాజీ డైరెక్టర్, గీతం విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథులను స్వాగతించగా, పై ల్యాబ్స్ కు చెందిన డాక్టర్ ప్రథమ మాట్లాడుతూ.. పరిశోధకులతో చురుకుగా సంభాషించాలని, సైన్స్ ను కెరీర్ మార్గంగా ఎంపిక చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.'కొత్త ఆహార అభివృద్ధి, కాలుష్య కారకాల పర్యవేక్షణ' అనే అంశంపై సీసీఎంబీలోని బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ లాబన్యామోయ్ కోల్ ప్రసంగించారు. 'సుస్థిర సమాజం కోసం స్టీరియో కెమిస్ట్రీ, సింథటిక్ పద్ధతుల అభివృద్ధి ప్రభావం' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎ.కె.సాహూ ఉపన్యసించారు.గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ తన దృక్పథాలను ఆన్ లైన్లో పంచుకున్నారు. గీతంలో నెలకొల్పిన అత్యాధునిక మూర్తి ప్రయోగశాలలను అతిథులంతా సందర్శించి,అక్కడ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లతో సంభాషించారు.స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక పరిశోధనా సౌకర్యాల ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు, సహ-నిర్వాహకులు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ శివకుమార్ ఇందులో అతిథులుగా పాల్గొన్న,దీనిని సద్వినియోగం చేసుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రశంసా పత్రాల పంపిణీతో ముగిసిన ఈ సెమినార్ లో దాదాపు 150 మంది విద్యార్థులు,20 మంది పరిశోధనా స్కాలర్లు పాల్గొని అత్యా ధునిక శాస్త్రీయ పురోగతిపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

## బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

- ఐలమ్మ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ కులగణన
- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు, నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు.ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ హక్కులు,ఉద్యోగ అవకాశాల కోసమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గాను తెలంగాణ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, సత్తయ్య, బాబు,కిషోర్,రజక సోదరులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి ,ఆంజనేయులు,అశోక్, లింగం,లక్ష్మణ్, ప్రవీణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని..పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు.జాతీయ రహదారి విస్తరణ పనుల అనంతరం పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, శంకర్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హెూదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా..!







- లంబాడీల ఎస్టీ హెూదాను కాపాడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే
- రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన లంబాడి - జేఏసీ





**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపు మేరకు బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఐబీ గెస్ట్ హౌస్ నుండి న్యూ బస్టాండ్ వరకు లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ,గోండుకు చెందిన మాజీ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబు రావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు,లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు,ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున సంగారెడ్డి కు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ,గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగ బద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు.లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేనియెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని వక్తులు పిలుపునిచ్చారు. లంబాడీల ఎస్టీ హెూదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు,సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందుకు వారం రోజుల్లో కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ - జేఏసీ) కన్వీనర్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్,రమేష్ రాథోడ్,బానోత్ రాజు నాయక్,రాథోడ్ వినోద్ కుమార్,గోపాల్ పవార్,సురేష్ నాయక్,ధర్మ నాయక్,రామావత్ సురేష్ నాయక్, నాగేష్, శ్రీరామ్,రవి, నారాయణ, సతీష్, పాండు,తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ రైతు -సంఘ మిత్ర సంఘ ఆర్థిక చేయూత



**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శివాజీ వాడకు చెందిన మోటాకాడి రాజారామ్ కూతురి భర్త నట రాజ్,గత 15రోజుల క్రితం సిరిసి ల్లలో బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపో యాడు.విషయం తెలుసుకున్న శివాజీ రైతు యువజన మరియు సంఘమిత్ర సభ్యులు కలిసి చందా రూపకంగా రూ.66500/- (అరవై ఆరు వేల ఐదు వందలు ) రూపా యలను నటరాజ్ జోష్ణల కూతురు సుహాసిని పేరు మీద రాయికల్ సొసైటీ బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ యొక్క బాండ్ ను బాధిత కుటుంబ పిల్లలకు అందించారు. ఇందులో శివాజీ రైతు యువజన మరియు సంఘమిత్ర సంఘం ప్రెసిడెంట్లు కుర్మ సుదర్శన్ రెడ్డి,జిల్లాల సుధాకర్ రెడ్డి మరియు 4వ వార్డ్ తాజామాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, సభ్యులు పాతూరి సురేష్ రెడ్డి, పాలడుగు అనిల్ రెడ్డి, కొయ్యడి మనోజ్ రెడ్డి,బేతి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విద్యార్థు లకు బాల్య దశలోనే చట్టాలపై అవగాహన ఉండాలని,నేర ప్రవృత్తికి దూరంగా ఉండి ఒక మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో జహీరాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం జహీరాబాద్ షీ టీం ప్రతినిధులు నజీరుద్దీన్ మరియు గౌతమి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన సదస్సులో షీ టీం ప్రతినిధులు ఫోక్సో చట్టం,నిర్భయ చట్టం,మోటార్ వెహికల్ చట్టం,సైబర్ క్రైమ్ తదితర అంశాల పైన అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీ ప్రసాద్, డీన్ వెంకట్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వేయాలి

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డిగ్రీ విద్యార్థులకు సీట్ అలాట్మెంట్ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని బహుజన స్టూడెంట్ యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్ద స్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బహుజన స్టూడెంటు యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్ద స్వామి మాట్లాడుతూ..నూతన విద్యా సంవత్సరం మొదలై కూడా ఇంతవరకు విద్యార్థులకు సీట్ అలాట్మెంట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఎగ్జామ్స్ స్టార్ట్ కాబోతున్న కూడా ఇంతవరకు విద్యార్థులకు కాలేజీ సీట్ అలాట్మెంట్ చేయకపోవడం యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మాటలతో గారడి చేయకుండా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెయ్యాలని ఆయన కోరారు.



# గూడెం..కార్మికులకు ఆపన్న హస్తం..!





- సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో గాయపడ్డ కార్మికుడికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్
- ప్రమాదంలో కుడి చేయి కోల్పోయిన కార్మికుడు అమర్ సింగ్
- యాజమాన్యంతో మాట్లాడి రూ.25 లక్షల పరిహారం అందచేత
- భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కార్మిక నేపథ్యం నుంచి వచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. పటాన్ చెరు పారిశ్రామికవాడలో ఎక్కడ ప్రమాదం జరిగిన కార్మికుల పక్షాన నిలబడుతూ యాజ మాన్యంతో మాట్లాడి మెరుగైన పరిహారం అందిస్తూ కార్మిక పక్షపాతిగా నిలుస్తున్నారు.గతంలో అగర్వాల్ రబ్బర్ ఫ్యాక్టరీలో మరణించిన కార్మికుడికి 60 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఇప్పించిన తరహాలోనే ఇదే రీతిలో పటాన్ చెరు లోని సాయిబాబా సెల్యులోజ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడికి ఆపన్న హస్తం అందించారు. గత శనివారం శ్రీ సాయిబాబా సెల్యులోస్ పరిశ్రమలో ప్రమాదవశాత్తూ అమర్ సింగ్ అనే కార్మికుడు (59) తీవ్రంగా గాయపడ్డాడు. మెషిన్ లో పడి కుడి చేయిని కోల్పోయాడు.దీంతో తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు కార్మికులు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆశ్రయించారు.దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యే గూడెం బాధిత కార్మికుడికి మెరుగైన చికిత్స అందించాలని ధ్రువ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం శ్రీ సాయి బాబా సెల్యులోజ్ పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి వారిని ఒప్పించి రూ.25 లక్షల పరిహారాన్ని ఇప్పించారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కార్మికుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారాన్ని మర్చిపోలేమన్నారు. కార్మికుల పక్షాన నిలబడి సహాయం చేస్తున్న జిఎంఆర్ కు తామంతా రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజన్ సింగ్, ఆకుల శ్రీశైలం, పరిశ్రమ ప్రతినిధులు,బొందిలి సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

- మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి
- మాజీ జెడ్పిటిసి రందాస్ నాయక్

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహిం చుకున్నారు .చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూస్వాముల దురాతాలపై తిరగబడ్డ బహుజన దిరవనిత నిరంకుశ తత్వాన్ని ధిక్కరించిన సాయుధ పోరాట యోధురాలు పీడిత ప్రజల మహిళా రైతు కూలీల రక్షణ నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ గ్రామ కమిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ పెద్దలు పాల నర్సింలు,మఠం రాజశేఖర్,గూడెం రాములు, పరిగి శీను,సేవ్వ రమేష్,ముబీన్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు దాసు,బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ సభ్యులకు సన్మానించడం జరిగింది.అధ్యక్షులు పాల చంద్రకాంత్, ఉపాధ్యక్షులు పరిగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి అంజయ్య, కార్యదర్శి బ్యాగరి రాజు,మాల యాదగిరి,యువ నాయకులు గంగపురి నర్సింలు,సత్తయ్య,అన్వర్,భరత్ కుమార్ ప్రసాద్, చాకలి యాదయ్య,గూడెం రాములు ,బ్యాగరీ కృష్ణయ్య,బ్యాగరీ బాలయ్య, అంజయ్య,దాసరి రామకృష్ణ, మహేష్, ప్రసాద్,ప్రవీణ్,ఈ కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ వీరవనితకు జోహార్లు తెలపడం జరిగింది.



## అగ్రికల్చర్ అధికారిని అభినందించిన గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నంద్యాల జిల్లా మానవ వనరుల కేంద్రం నందు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గామండ్ల చిన్న మద్దులేటి,ఎం.ఎస్ సి(ఎ జి.)విధులు నిర్వహిస్తూ నంద్యాల జిల్లా అగ్రికల్చర్ అధికారి అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీ లక్ష్మీ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్,మేనేజర్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, మరియు శుభాకాంక్షలు తెలియజేసి దుశ్యావాలతో సత్కరించి శ్రీశైల మల్లికార్జున స్వామి వారి అధికారిక జ్ఞాపికను అందించి పుష్పగుచ్ఛముతో సన్మానించి మి సత్ప్రవృత్తి,సేవాభావం, మార్గదర్శకత్వం మాకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి అయూబ్,శ్రీ లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, నందికొట్కూరు ఎరువులు దుకాణం భాగస్వామి మండ్ల నారాయణలు మద్దులేటీ సార్ కు భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం రైతుల సేవలో కొనసాగి మరిన్ని విజయాలు సాధించాలని మనసారా కోరుకోవడం జరిగింది.



# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు





- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అమీన్ పూర్ బంధం కొమ్ములో నూతన రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా ప్రారంభం
- ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**అమీన్ పూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలాలు అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము శ్రీకృష్ణ బృందావన్ కాలనీలో 11 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 2 మిలియన్ లీటర్ల జి ఎల్ ఆర్ ఎస్ రిజర్వాయర్ పైపులైన్ వ్యవస్థను బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సుమారు 300కు పైగా కాలనీలతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు రిజర్వాయర్లు నిర్మించామని తెలిపారు. నూతన కాలనీలలో సైతం మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తావినీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతకు ప్రత్యేకగా నిలిచి అమీన్ పూర్ మున్సిపాలిటీలో నేడు ప్రతి ఇంటికి మంచినీరు అందించిన ఘనత తమకే దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు,డీజీఎం చంద్రశేఖర్, ఏఈ పూర్ణేశ్వరి,మాజీ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లాదుర్గంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని వెంకట్రావుపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. రజక సంఘం గ్రామ అధ్యక్షుడు వెంకయ్య, ఉపాధ్యక్షుడు రాములు,మాజీ అధ్యక్షుడు సాయిలు, మండల అధ్యక్షుడు నర్సింలు,సంఘం సభ్యులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లోని ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మె వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా తడ్కల్ క్లస్టర్ అధ్యక్షుడు లాల్ కుమార్ మాట్లాడుతూ..సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి,సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక గంగారం మాదిగ,సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు సల్మాన్ మాదిగ, సాయిలు మాదిగ,రాజకుమార్ మాదిగ,ఘనపూర్ సాయిలు మాదిగ,చిలుక. రాములు మాదిగ,మోజేష్ మాదిగ, కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ నగర్‌లో ఆధునిక రిజర్వాయర్ ప్రారంభోత్సవం

- పటాన్ చెరు ఎమ్మెల్యే జిఎంఆర్
- హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో స్థానిక ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు నిర్మించిన ఆధునిక రిజర్వాయర్లను పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,ఎంపీ రఘునాథన్ రావు,ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి చేతుల మీదుగా బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రాజెక్ట్‌కు మొత్తం రూ.33 కోట్లు 13 లక్షల రూపాయల అంచనా వ్యయం కేటాయించబడింది. ఇందులో 2 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్ ఈ ఎల్ఆర్ఎస్ 4 మిలియన్ లీటర్ల గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్ జిఎల్ఆర్ఎస్ ఆధునిక పంపు హౌస్‌తో పాటు విస్తృత పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఉస్మాన్ నగర్‌తో పాటు పరిసర కాలనీలకు తాగునీటి సరఫరా మరింత సులభతరం కానుంది, కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జలమండలి ఉన్నతాధికారులు,స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు.ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఉస్మాన్ నగర్ ప్రజలు చాలాకాలంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారమవుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి,గ్రామాలు పట్టణాల్లో తాగునీటి కొరతను తీర్చేందుకు భారీగా నిధులు కేటాయిస్తోంది.ఈ రిజర్వాయర్లతో పటాన్చెరు పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన నీరు అందుబాటులోకి వస్తుంది.ఇది అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని తెలిపారు.ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ..ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

# సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



- చాకలి ఐలమ్మ నివాళులర్పించిన కాంగ్రేస్ పార్టీ నాయకులు
- కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్

**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బ్యాగరి.వెంకటేష్ మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) వికారాబాద్ జిల్లా మాల మానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్,మాజీ అధ్యక్షులు యాదయ్య,సన్యాసి కృష్ణయ్య, సైదుపల్లి ఆంజనేయులు, నర్సింలు,మండల యూత్ అధ్యక్షులు రాము, మణికంఠ,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్,సంపత్,దాసరి జంగయ్య,నర్సింహా,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాట ఇచ్చారు..ఐదు లక్షలు అందించారు..!

- పటాన్ చెరు సత్యసాయి సేవా సమితికి అందించిన
- ఎమ్మెల్యే జిఎంఆర్
- సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని..నవంబర్లో జరగనున్న సత్య సాయిబాబా గురుపూర్ణిమ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గము నుండి 3000 మంది భక్తులు తరలి వెళ్తున్నారని..ఇందుకోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్ చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు.సత్య సాయి బాబా సేవ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోనూ గతంలో ప్రజలకు ప్రత్యేక నీటి ట్యాంకులు నిర్మించి మంచినీటిని అందించడం జరిగిందని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో సత్య సాయిబాబా మందిరాలు నిర్మాణాలకు భూమిని సైతం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సత్యసాయి బాబా సేవాసమితి బాధ్యులు రామి రెడ్డి,వెంకటేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రత పై అవగాహన: డాక్టర్ కే రాజశేఖర్

**నందికొట్కూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వరల్డ్ పేషంట్ సేఫ్టీ ఆక్టివిటీస్ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువులు పిల్లల భద్రత పై కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.డాక్టర్ కే.రాజ శేఖర్ మాట్లాడుతూ..పిల్లలకు శిశువు గుర్తింపు ట్యాగ్‌లు, రోగనిరోధకత టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయించాలి. పిల్లలను తాకేటప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అదే విధంగా శిశువుకు తల్లి పాల ద్వారా మాత్రమే శక్తివంతమైన రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. పిల్లలు పాలు తాగకపోయినా వాంతులు జ్వరం బారిన పడినా వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు.డాక్టర్ షేక్ జక్కి అక్జాని,డాక్టర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు బలైన రైతు

- జైరాం తండా (ఇందూరు) గ్రామంలో విషాద ఘటన
- పంట కావలికి పోయి పాము కాటుకు గురైన రైతు
- పాముకాటుతో మృతి చెందిన పాండు నాయక్



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన బుధవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైరాం తండా (ఇందూరు) గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం. .పెద్దేముల్ మండలం జైరాం తండా (ఇందూరు) గ్రామానికి చెందిన పాండు నాయక్ వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.వ్యవసాయంలో భాగంగా ఈ ఏడాది మినుము ,పెసర పంటలను సాగు చేశాడు.అడవి పందులు తాను సాగు చేస్తున్న పంటలను నాశనం చేస్తున్నాయని ఉద్దేశ్యంతో మంగళవారం పంటల కావాలి ఉండి రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఒక్కసారిగా పాము కాటు వేసింది.తనను పాము కాటు వేసిన విషయాన్ని పాండు నాయక్ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వెంటనే కుటుంబ సభ్యులు హుటా హుటిన తాండూర్ లోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పాండు నాయక్ మృతి చెందాడు.పాండు నాయక్ మృతితో జయరాం తండా (ఇందూర్) గ్రామంలో,ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

- ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మటాష్
- చాకలి ఐలమ్మకు వేముల నివాళి

**నిజామాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

- ఆక్రమణదారుల్లో గుబులు

**హైదరాబాద్,స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి.